# فضائل وآداب المسجد النبوي، وأحكام زيارة قبر النبي عليه الصلاة والسلام وقبري صاحبيه )للحرمين(

# మస్జిద్-ఎ-నబవి యొక్క ఘనతలు, మర్యాదలు మరియు ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారి సమాధిని, ఆయన

# ఇద్దరు సహచరుల (రదియల్లాహు అన్హుమా) సమాధులను సందర్శించే నియమాలు.

## మస్జిద్-ఎ-నబవి యొక్క ఘనతలు, మర్యాదలు మరియు ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారి సమాధిని, ఆయన ఇద్దరు సహచరుల (రదియల్లాహు అన్హుమా) సమాధులను సందర్శించే నియమాలు.

మస్జిద్ అల్-హరామ్ (మక్కా) మరియు మస్జిద్ అన్-నబవీ (మదీనా) యొక్క ధార్మిక వ్యవహారాల అధ్యక్షతలో ఉన్న అధికారిక శాస్త్రీయ కమిటీ

## మస్జిదె నబవి యొక్క ఘనతలు మరియు మర్యాదలు, మరియు ప్రవక్త ﷺ గారి సమాధి మరియు ఆయన ఇద్దరు సహచరుల (రదియల్లాహు అన్హుమా) సమాధుల సందర్శన నియమాలు.

సిద్ధీకరణ

మస్జిదె -హరామ్ (మక్కా) మరియు మస్జిదె నబవీ (మదీనా) యొక్క ధార్మిక వ్యవహారాల అధ్యక్షతలో ఉన్న అధికారిక శాస్త్రీయ కమిటీ

1447 హి

## తొలి పలుకులు

సకల స్తోత్రాలన్నీ సర్వలోకాల ప్రభువైన అల్లాహ్ కే శోభిస్తాయి. మరియు సర్వలోకాల కొరకు కారుణ్యంగా పంపబడిన ప్రవక్త

ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంపై, ఆయన కుటుంబముపై, ఆయన సహచరులపై, అంతిమదినం వరకు ఆయన సున్నతులను మరియు ఆయన చూపిన సన్మార్గమును అనుసరించే వారిపై శుభాలు మరియు శాంతి కురియుగాక! అమ్మా బాద్:

ఇది ఒక సంక్షిప్త సందేశం, ఇందులో మస్జిదె నబవి యొక్క అతి ముఖ్యమైన పుణ్యాలు, దానిని సందర్శించే మర్యాదలు, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరియు ఆయన ఇద్దరు సహచరుల రదియల్లాహు అన్హుమా సమాధులను సందర్శించే మర్యాదలు ఉన్నాయి. మేము దీనిని మస్జిదె నబవి సందర్శకుల కోసం సంకలనం చేసాము, తద్వారా వారు ఉమ్మత్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం  మస్జిద్ యొక్క పుణ్యం, దానిని సందర్శించడం మరియు అందులో నమాజ్ చేసే మర్యాదల గురించి జ్ఞానం మరియు అంతర్దృష్టిని కలిగి ఉంటారు. ఉదారవంతుడు మరియు దాత అయిన (అల్లాహ్) దీని ద్వారా ప్రయోజనం చేకూర్చాలని, దీనిని ధర్మబద్ధమైనదిగా మరియు కేవలం ఆయన ప్రసన్నత కోసమే చేయాలని ఆశిస్తున్నాము. నిశ్చయంగా ఆయన అభ్యర్థించబడేవారిలో ఉత్తముడు మరియు ఆశించబడేవారిలో అత్యంత ఉదారవంతుడు.

శాస్త్రీయ కమిటీ

## మొదట: మస్జిదె నబవీ ఘనతలు

మహోన్నతుడైన అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు:

﴿وَرَبُّكَ يَخۡلُقُ مَا يَشَآءُ وَيَخۡتَارُۗ مَا كَانَ لَهُمُ ٱلۡخِيَرَةُۚ سُبۡحَٰنَ ٱللَّهِ وَتَعَٰلَىٰ عَمَّا يُشۡرِكُونَ68﴾

﴿మరియు నీ ప్రభువు తాను కోరిన దానిని సృష్టిస్తాడు మరియు ఎన్నుకుంటాడు. మరియు ఎన్నుకునే హక్కు వారికి ఏ మాత్రం లేదు. అల్లాహ్ సర్వలోపాలకు అతీతుడు, వారు సాటి కల్పించే భాగస్వాముల కంటే మహోన్నతుడు68﴾ [అల్ ఖిసస్: 68] అల్లాహ్ ఈ ప్రదేశాన్ని తన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి మస్జిదుగా ఎన్నుకొని, దానికి అనేక ఘనతలను ప్రత్యేకించాడు, వాటిలో కొన్ని:

ఇది ఆరాధనా సంకల్పముతో ప్రయాణము చేసి వెళ్ళే అనుమతి గల మూడు మస్జిదుల్లో ఒకటి:

అబూ హురైరా రదియల్లాహు అన్హు ఉల్లేఖనం ప్రకారం, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు:

«لَا تُشَدُّ الرِّحَالُ إِلَّا إِلَى ثَلَاثَةِ مَسَاجِدَ: مَسْجِدِي هَذَا، وَمَسْجِدِ الحَرَامِ، وَمَسْجِدِ الأَقْصَى».

«మూడు మస్జిదులకు మినహాయించి ఇతరత్రా వాటిని పుణ్యప్రద సంకల్పంతో దర్శించకూడదు: నా ఈ మస్జిద్ (మస్జిదే నబవి), మస్జిదె హరామ్ మరియు మస్జిదె అఖ్సా»[1].

దానిలో చేసే ఒక నమాజ్, మస్జిదె హరామ్ మినహా, ఇతర ప్రదేశాలలో చేసే వెయ్యి నమాజ్‌ల కన్నా శ్రేష్ఠమైనది:

[1] దీన్ని బుఖారీ (హదీథు సంఖ్య: 1189) లో మరియు ముస్లిం (హదీథు సంఖ్య: 1397) లో ఉల్లేఖించారు. మరియు పదాలు ముస్లింవి.

అబూ హురైరహ్ రదియల్లాహు అన్హు ఉల్లేఖనం: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికారు:

«صَلَاةٌ فِي مَسْجِدِي هَذَا خَيْرٌ مِنْ أَلْفِ صَلَاةٍ فِيمَا سِوَاهُ، إِلَّا المَسْجِدَ الحَرَامَ».

"నా ఈ మస్జిదులో ఆచరించే ఒక నమాజు, (మక్కాలోని) ఒక్క మస్జిదె హరాం లో తప్ప, మరెక్కడైనా ఆచరించే నమాజు కంటే పుణ్యఫలం (అజ్ర్) లో వెయ్యి రెట్లు ఉత్తమమైనది."[1]

ఇది మొదటి రోజు నుండియే దైవభీతి ఆధారంగా స్థాపించబడిన మస్జిద్:

అబూ సయీద్ అల్-ఖుద్రీ (రదియల్లాహు అన్హు) ఉల్లేఖనం ప్రకారం, ఆయన ఇలా అన్నారు: నేను దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వద్దకు వెళ్ళాను, ఆయన తన భార్యలలో ఒకరి ఇంట్లో ఉన్నారు. అప్పుడు నేను ఇలా అడిగాను: "ఓ దైవ ప్రవక్తా, దైవభీతిపై స్థాపించబడిన ఆ రెండు మస్జిద్‌లలో ఏది?" దానికి ఆయన (సల్లల్లాహు అలైహి వసల్లం) గుప్పెడు గులకరాళ్లు తీసుకుని, వాటిని నేలపై కొట్టి, ఆ తర్వాత ఇలా అన్నారు:

«هُوَ مَسْجِدُكُمْ هَذَا» لِمَسْجِدِ المَدِينَةِ.

«అదే మీ ఈ మస్జిద్» (మదీనా మస్జిద్)[2].

---

[1] దీనిని బుఖారీ (హదీథు సంఖ్య: 1190) లో మరియు ముస్లిం (హదీథు సంఖ్య: 1395) లో ఉల్లేఖించారు. మరియు పదాలు బుఖారీవి.

[2] దీనిని ముస్లిం హదీథు సంఖ్య (1398) లో ఉల్లేఖించారు.

ధర్మజ్ఞానాన్ని ఆర్జించే విద్యార్థి పుణ్యం, అల్లాహ్ మార్గంలో పోరాడే ముజాహిద్ పుణ్యం వంటిది:

అబూ హురైరా రదియల్లాహు అన్హు ఇలా అన్నారు: నేను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా చెప్పగా విన్నాను:

«مَنْ جَاءَ مَسْجِدِي هَذَا، لَمْ يَأْتِهِ إِلَّا لِخَيْرٍ يَتَعَلَّمُهُ أَوْ يُعَلِّمُهُ، فَهُوَ بِمَنْزِلَةِ المُجَاهِدِ فِي سَبِيلِ اللهِ، وَمَنْ جَاءَ لِغَيْرِ ذَلِكَ، فَهُوَ بِمَنْزِلَةِ الرَّجُلِ يَنْظُرُ إِلَى مَتَاعِ غَيْرِهِ».

«ఎవరైతే నా ఈ మస్జిదుకు, కేవలం మంచిని నేర్చుకోవడానికి లేదా బోధించడానికి మాత్రమే వస్తాడో, అతను అల్లాహ్ మార్గంలో జిహాద్ చేసే ముజాహిద్ వంటివాడు. మరియు ఎవరైతే ఇది కాకుండా ఇతర ఉద్దేశ్యాలతో వస్తాడో, అతను ఇతరుల వస్తువుల వైపు చూసే వ్యక్తి వంటివాడు»[1].

దానిలో రౌదహ్ షరీఫా ఉండటం:

అబూ హురైరహ్ రదియల్లాహు అన్హు ఉల్లేఖనం: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికారు:

«مَا بَيْنَ بَيْتِي وَمِنْبَرِي رَوْضَةٌ مِنْ رِيَاضِ الجَنَّةِ، وَمِنْبَرِي عَلَى حَوْضِي».

"నా ఇంటి నుండి నా మింబర్ వరకూ ఉన్న ప్రదేశం స్వర్గంలోని తోటలలోని ఒక తోట, మరియు నా మింబర్ నా హౌజ్ పై ఉంది."[2]

---

[1] దీనిని ఇబ్నె మాజ హదీసు నెంబరు: (227) లో సహీహ్ సనద్ తో ఉల్లేఖించారు.

[2] ముత్తఫఖున్ అలైహి: బుఖారీ హదీసు నెంబరు 1195,ముస్లిం హదీసు నెంబరు 1390.

## రెండవది: మస్జిదె నబవీ షరీఫ్ సందర్శన అభిలాషణీయం

ఈ మరియు ఇతర ఘనతల కారణంగా, అందులో నమాజు మరియు ఆరాధన చేయడం కొరకు మస్జిదె నబవీ సందర్శన అభిలాషణీయం.

హజ్ యాత్రికులకు మరియు ఇతరులకు హజ్ కు ముందు లేదా తరువాత మస్జిదె నబవీని సందర్శించడం సున్నత్. ఈ సందర్శన హజ్ షరతులలో, దాని రుక్న్ లలో లేదా దాని విధులలో భాగం కాదు, మరియు దానికి హజ్‌తో ఎలాంటి సంబంధం లేదు.

- దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క మస్జిదు సందర్శన కొరకు నిర్దిష్ట సంఖ్యలో నమాజులు చేయాలనే లేదా మదీనాలో ఒక నిర్దిష్ట కాలం పాటు ఉండాలనే షరతు లేదు. కాని ఒకే ఒక్క నమాజుతో, అది ఫర్ద్ అయినా లేదా నఫిల్ అయినా, జియారత్ నెరవేరుతుంది. కానీ, అందులో నమాజుల సంఖ్య ఎంత పెరిగితే, ప్రతిఫలం అంతగా పెరుగుతుంది.

మస్జిదె నబవీ సందర్శకునికి అందులో అన్ని ఫర్ద్ నమాజులను, అలాగే నఫిల్ నమాజులను ఆచరించడం అభిలషణీయం; ఎందుకంటే ఇంతకుముందు చెప్పబడినట్లుగా, అందులో నమాజు ఆచరించుట, మస్జిదె హరామ్ మినహాయించి, ఇతర మస్జిదులలో ఆచరించే వెయ్యి నమాజుల కంటే ఉత్తమమైనది.

## మూడవది: మస్జిదె నబవీ సందర్శన పద్ధతులు

ఒక ముస్లిం మస్జిదె నబవీకి వచ్చినప్పుడు, అతను సాధారణంగా మసీదులకు, మరియు ప్రత్యేకంగా మస్జిదె నబవికి సంబంధించిన షరియా మర్యాదలను పాటించడం మంచిది. అవి:

ప్రశాంతత, గౌరవం, పవిత్రత, మంచి రూపం మరియు మంచి సువాసనతో మస్జిద్‌కు రావాలి. అబూ హురైరా రదియల్లాహు అన్హు ఉల్లేఖించారు, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు:

«إِذَا ثُوِّبَ لِلصَّلَاةِ فَلَا تَأْتُوهَا وَأَنْتُمْ تَسْعَوْنَ، وَأْتُوهَا وَعَلَيْكُمُ السَّكِينَةُ، فَمَا أَدْرَكْتُمْ فَصَلُّوا، وَمَا فَاتَكُمْ فَأَتِمُّوا، فَإِنَّ أَحَدَكُمْ إِذَا كَانَ يَعْمِدُ إِلَى الصَّلَاةِ فَهُوَ فِي صَلَاةٍ»،

«నమాజ్ కొరకు ఇఖామత్ పలకబడినప్పుడు, దానికి పరుగెత్తుకుంటూ రాకండి, ప్రశాంతంగా రండి, మీరు ఏ మేరకు చేరుకున్నారో ఆ మేరకు నమాజు చేయండి, మిగతా భాగాన్ని పూర్తి చేసుకోండి, ఎందుకంటే మీలో ఎవరైనా నమాజ్ కోసం వెళితే అతనా సమయంలో నమాజ్లోనే ఉన్నట్లు పరిగణించబడతాడు»[1] అబూ సయీద్ అల్ ఖుద్రీ రదియల్లాహు అన్హు ఉల్లేఖనం: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికారు:

«الغُسْلُ يَوْمَ الجُمُعَةِ وَاجِبٌ عَلَى كُلِّ مُحْتَلِمٍ، وَأَنْ يَسْتَنَّ، وَأَنْ يَمَسَّ طِيبًا إِنْ وَجَدَ»،

[1] దీనిని బుఖారీ (హదీథు సంఖ్య: 636) లో మరియు ముస్లిం (హదీథు సంఖ్య: 602) లో ఉల్లేఖించారు.

"యుక్తవయస్కుడైన ప్రతి ముస్లిం పురుషునిపై శుక్రవారం నాడు గుసుల్ చేయుట (తల స్నానం చేయుట) విధి; అలాగే మిస్వాక్ తో (పలుదోము పుల్లతో) పళ్ళు శుభ్రపరుచుకొనుట మరియు అందుబాటులో ఉన్నట్లయితే అత్తరు పూసుకొనుట కూడా."[1] ఇక స్త్రీ విషయానికొస్తే, ఆమె మస్జిద్‌కు వచ్చినప్పుడు, ఆమె తన హిజాబ్‌తో కప్పుకొని ఉండటం తప్పనిసరి. మరియు ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) చెప్పిన మాట ప్రకారం, ఆమె సుగంధం లేదా అత్తరు పూసుకోవడం అనుమతించబడదు:

«إِذَا شَهِدَتْ إِحْدَاكُنَّ المَسْجِدَ فَلَا تَمَسَّ طِيبًا».

«మీలో ఏ స్త్రీ అయినా మస్జిదుకు హాజరైనప్పుడు, సుగంధం పూసుకోవద్దు.»[2]

మస్జిద్-ఎ-నబవీలోకి ప్రవేశించేటప్పుడు కుడి కాలును ముందుకు పెట్టడం, మరియు మస్జిద్‌లోకి ప్రవేశించే దుఆను పఠించడం. సందర్శకుడు ఇతర మస్జిద్‌ల వలె మస్జిద్-ఎ-నబవీలోకి ప్రవేశించేటప్పుడు తన కుడి కాలును ముందుకు పెట్టడం మంచిది, మరియు ఈ దుఆను పఠించాలి:

«بِسْمِ اللَّهِ، وَالسَّلَامُ عَلَى رَسُولِ اللَّهِ، اللَّهُمَّ اغْفِرْ لِي ذُنُوبِي وَافْتَحْ لِي أَبْوَابَ رَحْمَتِكَ»،

---

[1] ముత్తఫఖున్ అలైహి: బుఖారీ హదీసు నెంబరు 846 లో,ముస్లిం హదీసు నెంబరు 858 లో, మరియు ముహతలిమ్ అనగా యుక్తవయస్కుడు.

[2] దీనిని ముస్లిం హదీథు సంఖ్య: (443) లో ఉల్లేఖించారు.

అల్లాహ్ పేరుతో, మరియు అల్లాహ్ యొక్క ప్రవక్తపై శాంతి కలుగుగాక, ఓ అల్లాహ్, నా పాపాలను క్షమించు మరియు నా కోసం నీ కారుణ్య ద్వారాలను తెరువు"[1] మరియు ఇదేవిధంగా ఇలా అంటున్నాడు:

«أَعُوذُ بِاللَّهِ العَظِيمِ، وَبِوَجْهِهِ الكَرِيمِ، وَسُلْطَانِهِ القَدِيمِ، مِنَ الشَّيْطَانِ الرَّجِيمِ».
శపించబడిన షైతాను బారి నుండి సర్వోత్తముడైన, కారుణ్యంతో నిండిన ముఖము గల సర్వశక్తిశాలి అయిన అల్లాహ్ శరణు నేను వేడుకుంటున్నాను[2].

తహియ్యతుల్ మస్జిద్ ఆచరించడం: మస్జిదె నబవిలో నమాజ్ చేయడానికి ప్రవేశించిన వారు, కూర్చోవడానికి ముందు రెండు రకాతుల తహియ్యతుల్ మస్జిద్ నమాజ్ చేయడం సున్నత్. అబూ ఖతాదా అల్-హారిస్ ఇబ్నె రిబ్యియ్యి-అన్సారీ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం ప్రకారం, ప్రవక్త ﷺ ఇలా అన్నారు:

«إِذَا دَخَلَ أَحَدُكُمُ المَسْجِدَ، فَلَا يَجْلِسْ حَتَّى يُصَلِّيَ رَكْعَتَيْنِ».
మీలో ఎవరైనా మస్జిద్ లోపలికి ప్రవేశిస్తే, రెండు రకాతుల నమాజ్ చేసేంత వరకు కూర్చోకూడదు.[3]

---

[1] దీనిని ఇబ్నె మాజా హదీథు సంఖ్య: (771) లో ప్రామాణికమైన సనద్‌తో ఉల్లేఖించారు.

[2] దీనిని అబూదావుద్ హదీథు సంఖ్య: (466) లో సహీహ్ సనద్ తో ఉల్లేఖించారు.

[3] ముత్తఫఖున్ అలైహి : బుఖారీ హదీథు నెంబరు: (1171),ముస్లిం హదీథు నెంబరు: (714).

మొదటి వరుసలలో నమాజు చేయడం పట్ల ఆసక్తి చూపాలి; ఎందుకంటే వాటిలో గొప్ప ప్రతిఫలం ఉంది, ఇది నమాజుకు ముందుగా రావడం ద్వారానే సాధ్యపడుతుంది. అబూ హురైరా రదియల్లాహు అన్హు ఉల్లేఖించిన హదీథులో, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు:

«لَوْ يَعْلَمُ النَّاسُ مَا فِي النِّدَاءِ وَالصَّفِّ الأَوَّلِ، ثُمَّ لَمْ يَجِدُوا إِلَّا أَنْ يَسْتَهِمُوا عَلَيْهِ لَاسْتَهَمُوا»،

ఒకవేళ ప్రజలు అజాన్ చెప్పటానికి, తొలి పంక్తిలో చేరటానికి ఎంతటి ఘనత ఉందో తెలిస్తే, ఆ తర్వాత దాని కోసం లాటరీ వేయటం తప్ప వేరే మార్గం దొరకకపోతే, వారు తప్పకుండా లాటరీ వేస్తారు.[1], దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన సహచరులతో (రదియల్లాహు అన్హుమ్) ఇలా సెలవిచ్చారు:

«تَقَدَّمُوا فَأْتَمُّوا بِي، وَلْيَأْتَمَّ بِكُمْ مَنْ بَعْدَكُمْ، لَا يَزَالُ قَوْمٌ يَتَأَخَّرُونَ حَتَّى يُؤَخِّرَهُمُ اللهُ».

ముందుకు రండి, నన్ను అనుసరించండి, మీ వెనుకున్నవారు మిమ్మల్ని అనుసరిస్తారు, కొందరు ఎల్లప్పుడు వెనుకే ఉంటూ ఉంటారు చివరికి అల్లాహ్ అలాంటి వారిని వెనక్కి నెట్టుతాడు.[2]

ఇక మహిళల విషయానికొస్తే, వారి విషయంలో ఉత్తమమైనది చివరి పంక్తులలో నమాజు చేయడం మరియు పురుషులకు

---

[1] ముత్తఫఖున్ అలైహి: బుఖారీ హదీథు నెంబరు: (615), ముస్లిం హదీథు నెంబరు: (437).

[2] దీనిని ముస్లిం హదీథు సంఖ్య (438) లో ఉల్లేఖించారు.

దూరంగా ఉండటం. దీనికి ఆధారం హజ్రత్ అబూ హురైరా రదియల్లాహు అన్హు గారు ఉల్లేఖించిన హదీథు, ఆయన ఇలా తెలిపారు: దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించారు:

«خَيْرُ صُفُوفِ الرِّجَالِ أَوَّلُهَا، وَشَرُّهَا آخِرُهَا، وَخَيْرُ صُفُوفِ النِّسَاءِ آخِرُهَا، وَشَرُّهَا أَوَّلُهَا».

"పురుషుల కొరకు ఉత్తమమైన పంక్తులు మొదటి పంక్తులు; మరియు అధమమైనవి చివరి పంక్తులు; అలాగే స్త్రీల కొరకు ఉత్తమమైన పంక్తులు చివరి పంక్తులు, మరియు అధమమైనవి మొదటి పంక్తులు"[1], కానీ వారు ఒంటరిగా నమాజు చేసినప్పుడు, లేదా మస్జిదె నబవిలో ఉన్నట్లుగా వారికి మరియు పురుషులకు మధ్య అడ్డంకి ఉన్నప్పుడు, వారి వరుసలలో ఉత్తమమైనది మొదటిదే; ఎందుకంటే ఆ ఆదేశానికి గల కారణం తొలగిపోయింది.

ఇమామ్ వెనుక నమాజు చేయాలి మరియు ఆయన కంటే ముందుకు వెళ్ళకుండా జాగ్రత్త వహించాలి; ఎందుకంటే అబూ హురైర (రదియల్లాహు అన్హు) ఉల్లేఖించిన హదీథులో, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించారు:

«إِنَّمَا جُعِلَ الإِمَامُ لِيُؤْتَمَّ بِهِ».

«ఇమామ్ అనుసరించడానికి నియమించబడతాడు»[2].

---

[1] దీనిని ముస్లిం హదీథు సంఖ్య (440) లో ఉల్లేఖించారు.

[2] దీనిని బుఖారీ (హదీథు సంఖ్య: 722) లో మరియు ముస్లిం (హదీథు సంఖ్య: 417) లో ఉల్లేఖించారు.

నమాజు ఆచరించే వ్యక్తి ఇమామ్ కంటే ముందుకు వెళ్లడం అనుమతించబడదు, ఇమామ్ ముందు తప్ప నమాజు చేయడానికి స్థలం దొరకనంతగా మస్జిద్ నిండిపోవడం వంటి అత్యవసర పరిస్థితిలో తప్ప.

పంక్తుల మధ్య ఉన్న ఖాళీలను, వెలితిని పూరించి, వాటిని సరిచేయడానికి ఆసక్తి చూపాలి; అయితే ప్రజలతో తోసుకోవడం, వారికి ఇబ్బంది కలిగించడం, వారి భుజాలను దాటుకుని ముందుకు వెళ్ళడం మరియు నమాజు ఆచరించేవారి ముందు నుంచి నడిచి వెళ్ళడం వంటి వాటి పట్ల జాగ్రత్త వహించాలి; ఎందుకంటే అది పాపంలో పడేస్తుంది.

వీలైన వారికి రౌదహ్ షరీఫాలో నమాజు చేయడం మంచిది; ఎందుకంటే అబూ హురైరా రదియల్లాహు అన్హు ఉల్లేఖించిన హదీథులో, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు:

«مَا بَيْنَ بَيْتِي وَمِنْبَرِي رَوْضَةٌ مِنْ رِيَاضِ الجَنَّةِ، وَمِنْبَرِي عَلَى حَوْضِي».

"నా ఇంటి నుండి నా మింబర్ వరకూ ఉన్న ప్రదేశం స్వర్గంలోని తోటలలోని ఒక తోట, మరియు నా మింబర్ నా హౌద్ పై ఉంది."[1]

రౌదహ్ లో నమాజు చేయడం యొక్క ఘనత గురించి ప్రత్యేకంగా ఏదీ ఉల్లేఖించబడలేదు, అయితే అది స్వర్గపు తోటలలోని ఒక తోట అని స్థిరపడి ఉంది - ఈ విషయం ఇంతకు ముందు పేర్కొనబడిన అబూ హురైరా రదియల్లాహు అన్హు యొక్క

[1] ముత్తఫఖున్ అలైహి : బుఖారీ హదీథు నెంబరు: (1195),ముస్లిం హదీథు నెంబరు: (1390).

హదీథు ద్వారా తెలుస్తుంది - మరియు ఇబాదతులు వాటి కాలము మరియు ప్రదేశము యొక్క ఘనతను బట్టి శ్రేష్ఠతను పొందుతాయి.

జియారత్ చేసినవాడు రౌదాలో నమాజు చేయడానికి అనువైన సమయాలను ఎంచుకోవాలి మరియు రద్దీ తక్కువగా ఉండే సమయాలను చూసుకోవాలి. అందులో నమాజు చేయడం కోసం తన ముస్లిం సోదరులను ఇబ్బంది పెట్టడం, వారి మెడలపై నుండి దాటి వెళ్లడం, మరియు నమాజు చేస్తున్న వారి ముందు నుండి నడవడం ధర్మసమ్మతం కాదు. ఎందుకంటే రౌదాలో నమాజు చేయడం నఫిల్, కాబట్టి దానిని సాధించడానికి నిషిద్ధమైన పని చేయకూడదు. అలాగే జియారత్ చేసినవాడు రౌదాలో ప్రవేశించడానికి సంబంధించిన ప్రత్యేక నిబంధనలకు మరియు వ్యవస్థీకృత ఏర్పాట్లకు కట్టుబడి ఉండాలి, అనువైన సమయాలను ఎంచుకోవాలి మరియు సందర్శకుల ప్రవేశాన్ని నిర్వహించే వారికి సహకరించాలి.

నమాజ్, ఖురాన్ పఠనం, ధిక్ర్, దుఆ, ధిక్ర్ సభలకు హాజరవడం, జ్ఞాన తరగతులు, మరియు పవిత్ర ఖురాన్ బోధనా తరగతులు వంటి తన సృష్టికర్తకు దగ్గర చేసే మంచి పనులను అధికంగా చేయడం ద్వారా సమయాన్ని సద్వినియోగం చేసుకోవడం.

సర్వశక్తిమంతుడైన అల్లాహ్ గ్రంథాన్ని గౌరవించడం మరియు దాని పేజీలతో చెలగాటమాడటం, దానిపై రాయడం, లేదా దాని పక్కన బూట్లు పెట్టడం, నేలపై ఉంచడం వంటి వాటి ద్వారా దానిని కించపరచడం మరియు అవమానించడం నుండి దానిని రక్షించడం, సర్వోన్నతుడు చెప్పినట్లుగా:

﴿ذَٰلِكَۖ وَمَن يُعَظِّمۡ شَعَٰٓئِرَ ٱللَّهِ فَإِنَّهَا مِن تَقۡوَى ٱلۡقُلُوبِ32﴾

﴿ఇదే! మరియు ఎవడైతే, అల్లాహ్ నియమించిన చిహ్నాలను గౌరవిస్తాడో, అది నిశ్చయంగా, హృదయాలలో ఉన్న దైవభీతి వల్లనే!32﴾ [అల్ హజ్జ్: 32]

సర్వశక్తిమంతుడైన అల్లాహ్ నిషేధించిన వాటి నుండి దృష్టిని మరల్చడం: మస్జిదె నబవి సందర్శకుడు చూడటానికి అనుమతి లేని వాటి నుండి తన దృష్టిని తగ్గించుకోవడం తప్పనిసరి. ఈ పవిత్ర స్థలాలలో పాపం చేయడం ఎంత తీవ్రమైనదో, దాని పర్యవసానంగా వచ్చే శిక్షలు ఎలా ఉంటాయో అతను తెలుసుకోవాలి. ఎందుకంటే కాలం మరియు ప్రదేశం యొక్క గొప్పతనాన్ని బట్టి పాపాల తీవ్రత పెరుగుతుంది, అలాగే పుణ్యకార్యాల ప్రతిఫలం కూడా పెరుగుతుంది. ముస్లిం మహిళ షరియా హిజాబ్‌కు కట్టుబడి ఉండటానికి, పురుషులను ప్రలోభపెట్టకుండా తన అలంకరణలను ప్రదర్శించకుండా ఉండటానికి జాగ్రత్త వహించాలి, ఎందుకంటే ఇది చాలా పెద్ద పాపం.

మొబైల్‌లో ఫోటోలు తీయడం లేదా ఫోటోలు మరియు వీడియోలు చూడటంలో నిమగ్నమవ్వడం పట్ల జాగ్రత్త వహించండి, ఒకవేళ ఈ ఫోటోలు మరియు వీడియోలు నిషిద్ధమైనవి అయితే, విషయం మరింత ప్రమాదకరంగా మారుతుంది.

మస్జిదె నబవీని దాని గౌరవానికి తగని విషయాలైన జగడాలు, పెద్ద గొంతుకతో మాట్లాడటం, పోగొట్టుకున్న వస్తువు గురించి ప్రకటించడం, అమ్మకాలు మరియు అటువంటి పనులు ఏవైతే అందులో మరియు ఇతర మస్జిదులలో కూడా అనుచితమైనవో,

వాటి నుండి పవిత్రంగా ఉంచాలి; అబూ హురైరా రజియల్లాహు అన్హు ఉల్లేఖించిన హదీస్ ప్రకారం, దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించారు:

«إِذَا رَأَيْتُمْ مَنْ يَبِيعُ أَوْ يَبْتَاعُ فِي الْمَسْجِدِ، فَقُولُوا: لَا أَرْبَحَ اللَّهُ تِجَارَتَكَ، وَإِذَا رَأَيْتُمْ مَنْ يَنْشُدُ فِيهِ ضَالَّةً، فَقُولُوا: لَا رَدَّ الله عَلَيْكَ».

మస్జిదులో ఎవరైనా అమ్మడం లేదా కొనడం మీరు చూస్తే, 'అల్లాహ్ నీ వ్యాపారాన్ని లాభదాయకం చేయకుండుగాక' అని చెప్పండి. మరియు ఎవరైనా పోగొట్టుకున్న వస్తువు గురించి అందులో ప్రకటించడం మీరు చూస్తే, 'అల్లాహ్ దానిని నీకు తిరిగి ఇవ్వకుండుగాక' అని చెప్పండి"[1].

వ్యక్తిగత పరిశుభ్రతపై శ్రద్ధ వహించడం, మరియు వెల్లుల్లి, ఉల్లిపాయ, పొగ, చెమట వంటి దుర్వాసనల పట్ల మరియు తోటి నమాజీలకు ఇబ్బంది కలిగించే ఇతర విషయాల పట్ల జాగ్రత్త వహించడం; జాబిర్ బిన్ అబ్దుల్లా (రదియల్లాహు అన్హు) ఉల్లేఖించిన హదీథు ప్రకారం, దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా ప్రవచించారు:

«مَنْ أَكَلَ ثُومًا أَوْ بَصَلًا، فَلْيَعْتَزِلْنَا - أَوْ قَالَ: فَلْيَعْتَزِلْ مَسْجِدَنَا - وَلْيَقْعُدْ فِي بَيْتِهِ».

---

[1] దీనిని తిర్మిజి హదీథు నెం: (1321) లో మరియు ఇబ్నె ఖుజైమా హదీథు నెం: (1305) లో సహీహ్ సనద్‌తో ఉల్లేఖించారు.

ఎవరైతే వెల్లుల్లి లేదా ఉల్లిపాయ తింటారో, వారు మా నుండి దూరంగా ఉండాలి - లేదా ఇలా అన్నారు: మా మస్జిద్ నుండి దూరంగా ఉండాలి - మరియు తమ ఇంట్లోనే కూర్చోవాలి"[1].

మస్జిదె నబవీ యొక్క పరిశుభ్రత పట్ల శ్రద్ధ వహించాలి; ముఖ్యంగా రమజాన్ మాసంలో మిగిలిపోయిన ఆహార పదార్థాలు, ఇఫ్తార్ సామాగ్రి వంటి వ్యర్థాలను మస్జిద్ లోపల మరియు దాని ప్రాంగణాలలో పడవేయడం, లేదా నడవాలలో మరియు ప్రాంగణాలలో ఉమ్మివేయడం వంటి పనులను చేయరాదు.

మార్గాలను అడ్డుకోవడం, ముస్లింలకు ఇబ్బంది కలిగించడం వంటి అనర్థాలు సంభవిస్తాయి కాబట్టి, ప్రజలు తిరిగే దారులలో, ప్రవేశ ద్వారాల వద్ద, మరియు రద్దీగా ఉండే ప్రదేశాలలో నమాజు ఆచరించడాన్ని నివారించాలి.

పురుషులు మరియు స్త్రీలు మస్జిదె నబవీలో గానీ లేదా దాని ప్రాంగణాలలో గానీ తమ కొరకు ప్రత్యేకించబడిన ప్రదేశాలలో నమాజు చేయాలి. పురుషుడు స్త్రీ ప్రక్కన గానీ, స్త్రీ పురుషుని ప్రక్కన గానీ నమాజు చేయకూడదు. మరియు సాధ్యమైనంత వరకు ఇమాం కంటే ముందుకు వెళ్ళకుండా జాగ్రత్త వహించాలి.

ఎడమపాదం బయట పెట్టి, మస్జిదు నుండి బయటికి వస్తూ, ఇలా దుఆ చేయాలి:

---

[1] దీనిని బుఖారీ (హదీథు సంఖ్య: 7359) లో మరియు ముస్లిం (హదీథు సంఖ్య: 564) లో ఉల్లేఖించారు.

«اللهُمَّ إِنِّي أَسْأَلُكَ مِنْ فَضْلِكَ»،
అల్లాహుమ్మ ఇన్నీ అస్'అలుక మిన్ ఫజ్'లిక. (ఓ అల్లాహ్, నిశ్చయంగా నేను నీ అనుగ్రహమును నీతో అర్థిస్తున్నాను)[1], లేదా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పై దరూద్ పఠించి ఇలా పలకాలి:

«رَبِّ اغْفِرْ لِي ذُنُوبِي، وَافْتَحْ لِي أَبْوَابَ فَضْلِكَ».
ఓ నా ప్రభూ నా పాపాలను క్షమించు, నా కొరకు నీ అనుగ్రహ ద్వారాలను తెరువు.[2]

## నాలుగవది: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి సమాధి మరియు ఆయన ఇరువురు సహచరుల రదియల్లాహు అన్హుమా సమాధుల సందర్శన యొక్క ఆదేశాలు మరియు మర్యాదలు.

* మదీనా వాసులకు మరియు అక్కడికి వచ్చే సందర్శకులకు, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సమాధి మరియు ఆయన సహచరులైన అబూ బక్ర్ మరియు ఉమర్ రదియల్లాహు అన్హుమా సమాధుల జియారత్ చేయటం అభిలాషణీయం(ముస్తహబ్). ఎందుకనగా, సమాధుల సందర్శన ధర్మబద్ధమని తెలిపే సాధారణ ఆధారాలు ఉన్నాయి, వాటిలో ఒకటి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చిన మాట:

[1] దీనిని ముస్లిం హదీథు సంఖ్య (713) లో ఉల్లేఖించారు.

[2] దీనిని తిర్మిజీ , హదీథు సంఖ్య (314) లో సహీహ్ సనద్ తో ఉల్లేఖించారు.

«نَهَيْتُكُمْ عَنْ زِيَارَةِ الْقُبُورِ، فَزُورُوهَا».

«నేను మిమ్మల్ని సమాధుల సందర్శన నుండి నిషేధించాను, కావున వాటిని సందర్శించండి»[1].

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరణానంతరం ఆయనపై సలాం పంపే ఘనతకు నిదర్శనం, ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనమే:

«مَا مِنْ أَحَدٍ يُسَلِّمُ عَلَيَّ، إِلَّا رَدَّ اللهُ عَزَّ وَجَلَّ إِلَيَّ رُوحِي حَتَّى أَرُدَّ عَلَيْهِ السَّلَامَ».

ఎవరైనా నాపై సలాం పంపినప్పుడు అల్లాహ్ తఆలా నా ఆత్మను నాలో తిరిగి పంపుతాడు అప్పుడు నేను వారి సలాంకు బదులిస్తాను.[2]

* స్త్రీలు ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారి సమాధిని గానీ, ఇతర ముస్లింల సమాధులను గానీ సందర్శించడం ధర్మసమ్మతం కాదు. ఎందుకంటే సమాధుల సందర్శన పురుషులకు మాత్రమే ధర్మసమ్మతం చేయబడింది. ఇక స్త్రీల విషయానికొస్తే, వారు సమాధులను సందర్శించడం నుండి నిషేధించబడ్డారు. ఇబ్నె అబ్బాస్ (రదియల్లాహు అన్హుమా) ఉల్లేఖనం ప్రకారం, ఆయన ఇలా అన్నారు:

«لَعَنَ رَسُولُ اللَّهِ ﷺ زَائِرَاتِ الْقُبُورِ، وَالْمُتَّخِذِينَ عَلَيْهَا الْمَسَاجِدَ وَالسُّرُجَ»،

---

[1] దీనిని ముస్లిం హదీసు నెంబరు (977) ఉల్లేఖించారు.

[2] దీనిని అహ్మద్ తన ముస్నద్ లో (10815) సహీ సనదుతో ఉల్లేఖించారు.

«సమాధులను సందర్శించే స్త్రీలను, వాటిపై మస్జిద్‌లను నిర్మించుకునే వారిని మరియు దీపాలు వెలిగించే వారిని దేవుని ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) శపించారు»[1]، అబూ హురైరహ్ రదియల్లాహు అన్హు ఉల్లేఖనం:

«أَنَّ رَسُولَ اللَّهِ ﷺ لَعَنَ زَوَّارَاتِ الْقُبُورِ».

మహనీయ ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం సమాధులను సందర్శించు మహిళలను శపించారు.[2]

* కేవలం ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) సమాధిని సందర్శించాలనే ఉద్దేశ్యంతో ప్రయాణం చేయడం అనుమతించబడదు. బదులుగా, మస్జిద్‌ను సందర్శించి, అందులో నమాజ్ చేయాలనే ఉద్దేశ్యంతో ప్రయాణం చేయాలి. అతను మదీనాలో స్థిరపడినప్పుడు, మదీనా నివాసులకు ధర్మబద్ధం చేయబడినట్లే, అతనికి కూడా సమాధిని సందర్శించడం ధర్మబద్ధం అవుతుంది; ఎందుకంటే ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా అన్నారు:

«لَا تُشَدُّ الرِّحَالُ إِلَّا إِلَى ثَلَاثَةِ مَسَاجِدَ: مَسْجِدِي هَذَا، وَمَسْجِدِ الحَرَامِ، وَمَسْجِدِ الأَقْصَى».

---

[1] దీనిని అబూ దావూద్ (హదీథ్ నెం: 3236) లో, తిర్మిధి (హదీథ్ నెం: 320) లో, మరియు నసాయి (హదీథ్ నెం: 2043) లో ఉల్లేఖించారు.

[2] దీనిని తిర్మిజీ (హదీథు సంఖ్య: 1056) లో మరియు ఇబ్నె మాజ (హదీథు సంఖ్య: 1576) లో హసన్ సనద్ తో ఉల్లేఖించారు.

«మూడు మస్జిదులకు మినహాయించి ఇతరత్రా వాటిని పుణ్యప్రద సంకల్పంతో దర్శించకూడదు: నా ఈ మస్జిద్ (మస్జిదే నబవి), మస్జిద్ అల్ హరామ్ మరియు మస్జిదె అఖ్సా»[1].

ప్రవక్త ﷺ మరియు ఆయన ఇద్దరు సహచరుల (రదియల్లాహు అన్హుమా) సమాధుల సందర్శన సమయంలో పాటించవలసిన ధర్మబద్ధమైన మర్యాదలు.

సందర్శకుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సమాధి ముందు, సమాధి వైపు తిరిగి నిలబడతాడు. ఆ తర్వాత, మర్యాదతో మరియు తక్కువ స్వరంతో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు సలాం పలుకుతాడు, ఇలా అంటాడు: (ఓ అల్లాహ్ ప్రవక్తా, మీకు శాంతి, అల్లాహ్ కారుణ్యం మరియు ఆయన శుభాలు కలుగుగాక). దీనికి అదనంగా ఇలా అన్నప్పటికీ తప్పు లేదు: (మీరు సందేశాన్ని అందజేశారని, అప్పగించిన బాధ్యతను నెరవేర్చారని, సముదాయానికి హితబోధ చేశారని, మరియు అల్లాహ్ మార్గంలో పోరాడవలసిన విధంగా పోరాడారని నేను సాక్ష్యమిస్తున్నాను); ఎందుకంటే ఇదంతా సత్యం.

ఆ తరువాత కుడి వైపు ఒక అడుగు ముందుకు వేసి, అబూ బక్ర్ సిద్దీఖ్ రదియల్లాహు అన్హు యొక్క సమాధికి ఎదురుగా నిలబడి ఇలా పలకవలెను: "అస్సలాము అలైక యా అబా బక్ర్ సిద్దీఖ్, అస్సలాము అలైక యా ఖలీఫత రసూలిల్లాహ్ ﷺ, రదియల్లాహు

[1] దీనిని బుఖారీ (హదీథు సంఖ్య: 1189) మరియు ముస్లిం (హదీథు సంఖ్య: 1397) లో ఉల్లేఖించారు. పదాలు ముస్లింవి.

అన్హు మరియు ఆయన మిమ్మల్ని కూడా ప్రసన్నం చేసుకొనుగాక, మరియు ముహమ్మద్ ﷺ ఉమ్మతి పక్షాన మీకు ఉత్తమ ప్రతిఫలం ఇవ్వుగాక."

ఆ తరువాత కుడివైపు ఒక అడుగు ముందుకు వేసి, ఉమర్ బిన్ ఖత్తాబ్ రదియల్లాహు అన్హు సమాధికి ఎదురుగా నిలబడి, ఇలా పలుకవలెను: (అస్సలాము అలైక యా ఉమర్ అల్-ఫారూఖ్, రదియల్లాహు అన్హు వ అర్దాహు, మరియు ముహమ్మద్ ﷺ ఉమ్మతిపై మీకు ఉత్తమ ప్రతిఫలం ఇవ్వుగాక).

ఇబ్నె ఉమర్ రదియల్లాహు అన్హుమా ప్రయాణం నుండి తిరిగి వచ్చినప్పుడు, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సమాధి వద్దకు వచ్చి, ఇలా అనేవారు: «అస్సలాము అలైక యా రసూలల్లాహ్, అస్సలాము అలైక యా అబా బకర్, అస్సలాము అలైక యా అబతాహ్, ఆ తరువాత వెనుదిరిగేవారు»[1].

సమాధి గోడలను, కంచెను తాకకూడదు మరియు వాటిని ముద్దాడకూడదు:

ఇమామ్ మాలిక్ రహిమహుల్లాహ్ ఇలా తెలిపారు: «ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంపై సలాం చేసేటప్పుడు, తన ముఖాన్ని ఖిబ్లా వైపు కాకుండా సమాధి వైపు పెట్టి నిలబడాలి; దగ్గరకు వెళ్ళి సలాం చేయాలి మరియు తన చేతితో సమాధిని తాకకూడదు»[2].

---

[1] దీనిని బైహఖీ సుననుల్ కుబ్రాలో హదీసు సంఖ్య: (10271), సహీహ్ సనద్ తో ఉల్లేఖించారు.

[2] అష్-షిఫా లిల్-ఖాజీ అయాజ్ (2/199).

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి సమాధిని చేతితో తాకరాదని, ముద్దాడరాదని ఇమామ్‌లు ఏకాభిప్రాయపడ్డారు.

సమాధి వద్ద ఎక్కువసేపు నిలబడకూడదు, బదులుగా సలాం చెప్పి ఆ తరువాత మరలిపోవాలి.

ఇమామ్ మాలిక్ రహిమహుల్లాహ్ ఇలా తెలిపారు: నా దృష్టిలో ప్రవక్త (ﷺ) సమాధి వద్ద నిలబడి దుఆ చేయకూడదు, కానీ సలాం చెప్పి వెళ్ళిపోవాలి[1].

నాఫియ్ రహిమహుల్లాహ్ ఇలా పేర్కొన్నారు: ఇబ్నె ఉమర్ రదియల్లాహు అన్హుమా సమాధిపై సలాం పలికేవారు.. నేను ఆయనను వంద సార్లకు పైగా సమాధి వద్దకు వచ్చి, "ప్రవక్త ﷺ పై సలాం. అబూ బకర్‌పై సలాం. నా తండ్రిపై సలాం" అని పలికి, ఆపై వెళ్ళిపోవడాన్ని చూశాను[2].

కాని కొంతమంది జియారత్ చేసేవారు దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సమాధి వద్ద గొంతు ఎత్తి మాట్లాడటం మరియు అక్కడ ఎక్కువసేపు నిలబడటం ధర్మబద్ధం కాదు.

ప్రయోజనం చేకూర్చమని లేదా హానిని తొలగించమని, లేదా అవసరాన్ని తీర్చమని, లేదా కష్టాన్ని దూరం చేయమని, లేదా రోగిని స్వస్థపరచమని, లేదా సిఫార్సు చేయమని, లేదా శిక్ష నుండి రక్షించమని, లేదా ఇలాంటి ఇతర ప్రార్థనల కోసం ప్రవక్త (సల్లల్లాహు

---

[1] ఖాదీ ఇయాద్ యొక్క అష్-షిఫా (2/ 199).

[2] దీనిని ఆజరీ కితాబ్ షరీఅ (5/2374) లో ఉల్లేఖించారు, హదీథు సంఖ్య (1853).

అల్లైహి వసల్లం) ను గానీ లేదా సృష్టిలోని మరెవరినైనా గానీ వేడుకోవడం అనుమతించబడదు. ఎందుకంటే, అల్లాహ్ కు తప్ప మరెవరికీ సాధ్యం కాని విషయాలలో అల్లాహ్ ను కాకుండా ఇతరులను ప్రార్థించడం నిషిద్ధం మరియు పెద్ద షిర్క్. మహోన్నతుడైన అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

﴿وَقَالَ رَبُّكُمُ ٱدۡعُونِيٓ أَسۡتَجِبۡ لَكُمۡۚ إِنَّ ٱلَّذِينَ يَسۡتَكۡبِرُونَ عَنۡ عِبَادَتِي سَيَدۡخُلُونَ جَهَنَّمَ دَاخِرِينَ60﴾

మరియు మీ ప్రభువు ఇలా అన్నాడు: "నన్ను ప్రార్థించండి, నేను మీ ప్రార్థనలను అంగీకరిస్తాను. నిశ్చయంగా, ఎవరైతే నా ప్రార్థనల పట్ల దురహంకారం చూపుతారో, వారు తప్పక అవమానితులై నరకంలో ప్రవేశించగలరు. [గాఫిర్: 60] అల్లాహ్ సెలవిచ్చాడు:

﴿إِنَّ ٱلَّذِينَ تَدۡعُونَ مِن دُونِ ٱللَّهِ عِبَادٌ أَمۡثَالُكُمۡۖ فَٱدۡعُوهُمۡ فَلۡيَسۡتَجِيبُواْ لَكُمۡ إِن كُنتُمۡ صَٰدِقِينَ194﴾

﴿నిశ్చయంగా, మీరు అల్లాహ్ ను విడిచి ఎవరినైతే పిలుస్తున్నారో, వారు కూడా మీలాంటి దాసులే! మీరు వారిని పిలువండి, మీరు సత్యవంతులే అయితే మీ పిలుపుకు వారు సమాధానమివ్వాలి194﴾ [అల్-అరాఫ్:194], అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

﴿وَأَنَّ ٱلۡمَسَٰجِدَ لِلَّهِ فَلَا تَدۡعُواْ مَعَ ٱللَّهِ أَحَدٗا18﴾

﴿మరియు నిశ్చయంగా, మస్జిదులు అల్లాహ్ కొరకే ప్రత్యేకించబడ్డాయి. కావున వాటిలో అల్లాహ్ తో పాటు ఇతరులెవ్వరినీ ప్రార్థించకండి18﴾ [అల్ జిన్న్:18]

సమాధి వద్ద దుఆ చేయకూడదు. ఒకవేళ దుఆ చేయాలనుకుంటే, సమాధి నుండి ముందుకు జరిగి, ఖిబ్లా వైపు తిరిగి దుఆ చేయాలి, మరియు దుఆ కొరకు సమాధికి అభిముఖంగా ఉండకూడదు.

ఇమామ్ మాలిక్ రహిమహుల్లాహ్ తెలిపారు: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సమాధి వద్ద నిలబడి ప్రార్థించాలని నేను భావించను.

మస్జిద్ లో ప్రవేశించేటప్పుడు లేదా దాని నుండి బయటకు వెళ్లేటప్పుడు సమాధి వద్దకు తరచుగా వెళ్లడం అనుమతించబడలేదు, ఇది మదీనా నివాసులకు గానీ లేదా బయటి నుండి వచ్చే సందర్శకులకు గానీ వర్తిస్తుంది. ఎందుకంటే, ఈ చర్య సమాధిని ఒక పండుగ స్థలంగా మార్చడానికి దారితీస్తుందనే భయం ఉంది.

మరియు దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) దానిని నిషేధించి ఇలా అన్నారు:

«لَا تَتَّخِذُوا قَبْرِي عِيدًا، وَلَا تَجْعَلُوا بُيُوتَكُمْ قُبُورًا، وَحَيْثُمَا كُنْتُمْ فَصَلُّوا عَلَيَّ، فَإِنَّ صَلَاتَكُمْ تَبْلُغُنِي».

నా సమాధిని పండుగ స్థలంగా చేసుకోకండి, మరియు మీ ఇళ్లను సమాధులుగా చేసుకోకండి, మరియు మీరు ఎక్కడ ఉన్నా నాపై

దరూద్ పంపండి, ఎందుకంటే నిశ్చయంగా మీ దరూద్ నాకు చేరుతుంది"[1].

మరియు "నా సమాధిని పండుగగా చేసుకోకండి" అనేదాని అర్థం: ప్రతి రోజు, వారం లేదా నెలలో దాని సందర్శనను ప్రత్యేకించడం వంటి నిర్దిష్ట సమయాలలో లేదా పరిస్థితులలో దానికి పదేపదే తిరిగి రావడం. లేదా కొన్ని నిర్దిష్ట పరిస్థితులు ఉన్నప్పుడు దానిని సందర్శించడం. మరియు ఇలా కూడా చెప్పబడింది: అంటే, మీరు సమావేశమయ్యే ఒక ఉత్సవంగా దానిని చేసుకోకండి[2].

ఇమామ్ మాలిక్ రహిమహుల్లాహ్ తెలిపారు: "మస్జిద్ కు వచ్చి వెళ్లే మదీనా వాసులకు సమాధి వద్ద ఆగడం తప్పనిసరి కాదు, అది కేవలం బయటి వారి కోసం మాత్రమే"[3].

ఆయన (రహిమహుల్లాహ్) వాక్యం: "ఇది కేవలం అపరిచితుల కొరకు": అంటే సాధారణ సందర్శన, ప్రవేశించేటప్పుడు మరియు బయలుదేరేటప్పుడు సందర్శనను పునరావృతం చేయడం కాదు.

సమాధి ముందు, నమాజు చేసే వ్యక్తి వలె ఒక చేతిని మరొక చేతిపై ఛాతీ మీద లేదా దాని కింద ఉంచి నిలబడరాదు; ఎందుకంటే ఈ భంగిమ నమాజుకు మాత్రమే ప్రత్యేకమైనది, మరియు ఇది

---

[1] దీనిని అహ్మద్ అల్-ముస్నద్‌లో హదీథు సంఖ్య: (8804) లో హసన్ ఇస్నాద్‌తో ఉల్లేఖించారు.

[2] చూడండి: అల్-ముఫర్రదాత్ రాఘిబ్ అల్-అస్ఫహానీ (పేజీ: 594), షర్హుస్సుదూర్ బితహ్రీమ్ రఫ్ఇల్ ఖుబూర్ షౌకానీ (పేజీ:16).

[3] ఖాజీ అయాజ్ అష్షిఫాలో (2/204), ఇబ్నుల్ హాజ్ అల్ మద్ఖల్లో (1/262).

కేవలం అల్లాహ్ సుభానహు వతఆలాకు మాత్రమే తగిన వినయం మరియు విధేయత యొక్క భంగిమ.

కొందరు చేసే విధంగా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పై సలాం చెప్పడానికి దూరం నుండి సమాధిని ఎదుర్కోకూడదు; ఎందుకంటే ఈ పనిని సహాబాలు రదియల్లాహు అన్హుమ్ చేసేవారు కాదు, అలాగే నలుగురు ఇమాములు మరియు ఇతరులైన సలఫె సాలిహీన్ కూడా చేసేవారు కాదు.

పవిత్ర సమాధికి ఏ దిశ నుండి అయినా ఎదురుగా నిలబడి ప్రార్థన చేయడం, ఖుర్ఆన్ పారాయణం చేయడం వంటివి చేయకూడదు, ఇది కూడా మునుపటి ఆవిష్కరణలలోకి వస్తుంది. మరియు ఒక ముస్లిం ధర్మంలో అల్లాహ్ అనుమతించని విషయాలను కనిపెట్టడం సరికాదు. ఇమామ్ మాలిక్ రహిమహుల్లాహ్ ఈ రకమైన చర్యలను చాలా చెడ్డవిగా భావించి ఇలా అన్నారు: "ఈ ఉమ్మతు యొక్క తరువాతి తరాలు దాని మొదటి తరాన్ని సంస్కరించిన దాని ద్వారా తప్ప సంస్కరించబడవు."[1].

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారికి సలాం చేస్తున్నప్పుడు ఫోటోగ్రఫీ మరియు ప్రత్యక్ష ప్రసారంలో నిమగ్నమవ్వకూడదు.

అల్లాహ్ మన ప్రవక్త అయిన ముహమ్మద్ పై, ఆయన కుటుంబముపై, ఆయన సహచరులపై శుభాలను, శాంతిని కురిపించుగాక.

---

[1] మజ్మూఉ ఫతావా ఇబ్నె బాజ్ (16/110).

# విషయసూచిక

మస్జిద్-ఎ-నబవి యొక్క ఘనతలు, మర్యాదలు మరియు ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారి సమాధిని, ఆయన ఇద్దరు సహచరుల (రదియల్లాహు అన్హుమా) సమాధులను సందర్శించే నియమాలు....... 3

మస్జిదె నబవి యొక్క ఘనతలు మరియు మర్యాదలు, మరియు ప్రవక్త ﷺ గారి సమాధి మరియు ఆయన ఇద్దరు సహచరుల (రదియల్లాహు అన్హుమా) సమాధుల సందర్శన నియమాలు.................................. 3

తొలి పలుకులు ............................................................... 3

మొదట: మస్జిదె నబవీ ఘనతలు.................................................. 4

రెండవది: మస్జిదె నబవీ షరీఫ్ సందర్శన అభిలాషణీయం ................. 8

మూడవది: మస్జిదె నబవీ సందర్శన పద్ధతులు ............................... 9

నాలుగవది: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి సమాధి మరియు ఆయన ఇరువురు సహచరుల రదియల్లాహు అన్హుమా సమాధుల సందర్శన యొక్క ఆదేశాలు మరియు మర్యాదలు. .........................19

te492v1.0 - 06/09/2026